# World PT Day 2020

# రిహాబిలిటేషన్ మరియు కోవిడ్-19

## ఎలా పాల్గొనాలి ?

#worldptday
www.world.physio/wptday

World Physiotherapy

# ఈ సంవత్సరపు ప్రచారం : రిహాబిలిటేషన్ మరియు కోవిడ్-19

ఈ సంవత్సరపు ప్రచారం : రిహాబిలిటేషన్ మరియు కోవిడ్-19

ఈ సంవత్సరపు ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవపు నిర్వహణ అంశం కోవిడ్ -19 నుంచి కోలుకున్న తరువాత రిహాబిలిటేషన్ , మరియు కోవిడ్-19 బారిన పడిన వ్యక్తుల చికిత్స మరియు నిర్వహణ లో ఫిజియోథెరపిస్టుల పాత్ర

ఈ సంవత్సరపు ప్రచారం క్రింది కీలక సందేశాల మీద కేంద్రీకృతమై ఉంటుంది:

- కోవిడ్ -19. నుంచి కోలుకోవటం లో వ్యాయామం ముఖ్య పాత్ర పోషిస్తుంది.
- శారీరక కదలికల నిపుణులుగా, ఫిజియోథెరపిస్టులు కోవిడ్ నుంచి కోలుకున్న తరువాత వ్యాయామం ఎలా సహాయపడుతుందో ప్రజలకు మార్గనిర్దేశం చేయవచ్చు
- తీవ్రమైన కోవిడ్-19 నుంచి కోలుకున్నవారికి వ్యాధి చికిత్స యొక్క ప్రభావాల నుండి కోలుకోవడానికి రిహాబిలిటేషన్ మరియు ఫిజియోథెరపీ అవసరం.
- టెలీహెల్త్ ఉపయోగించడం వలన ప్రజలు కోవిడ్ -19 యొక్క ప్రభావాన్నుంచి కోలుకోవటానికి ఫిజియోథెరపిస్ట్ నుండి సహకారం పొందగలుగుతారు.
- టెలీహెల్త్ శారీరక పనితీరును మెరుగుపరచడానికి సాంప్రదాయ ఆరోగ్య విధనాల వలె ప్రభావవంతంగా ఉంటుంది.

ప్రపంచ ఫిజియోథెరపీ సంస్థ , ప్రపంచవ్యాప్తంగా ఉన్న సభ్య సంస్థలను మరియు ఫిజియోథెరపిస్టులను వరల్డ్ ఫిజియోథెరపీ సంస్థ తయారు చేసిన టూల్‌కిట్ ద్వారా ఈ సందేశాలను ప్రజలకు మరియు విధాన రూపకర్తలకు తెలియజేయడానికి ఉపయోగించమని ప్రోత్సహిస్తుంది

## ప్రపంచ పిటి డే గురించి

**1951**, సెప్టెంబర్ **8** న వరల్డ్ కాన్ఫెడరేషన్ ఫర్ ఫిజికల్ థెరపీ స్థాపించబడిన రోజు, అ రోజునే న ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం జరుగుతుంది. **2020** లో, వరల్డ్ కాన్ఫెడరేషన్ ఫర్ ఫిజికల్ థెరపీ వరల్డ్ ఫిజియోథెరపీగా మారింది. ప్రపంచ ఫిజియో థెరపీ దినోత్సవం రోజున ఫిజియోథెరపిస్టుల తమ విధంగా ఈ విధంగా ప్రోత్సహించవచ్చు:

- ప్రపంచ జనాభా యొక్క ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ఈ వృత్తి చేసే ముఖ్యమైన పాత్రను ప్రదర్శించవచ్చు.
- ఫిజియో థెరపీ వైద్య సేవల స్థాయిని పెంచవచ్చు.
- ఫిజియో థెరపి వృత్తి మరియు దాని ద్వారా ఎవరు వైద్యం పొందవచ్చో ప్రభుత్వాలు మరియు విధాన రూపకర్తలకు ప్రచారం ద్వార తెలియచేయొచ్చు.

ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపీనిపుణుల యొక్క ఐక్యత మరియు సంఘీభావాన్ని సూచిస్తుంది. ఫిజియోథెరపిస్టులు తమ రోగులకు మరియు సమాజానికి తాము చేసే పనిని గుర్తించడానికి ఇది ఒక అవకాశం

ప్రపంచ ఫిజియోథెరపీ సంస్థ తన సభ్య సంస్థలకు మరియు వ్యక్తిగత ఫిజియోథెరపిస్టులకు వారి వృత్తిని ప్రోత్సహించడానికి మరియు ప్రపంచ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడానికి వారి ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి, ప్రపంచ ఫిజియో థెరపి దినోత్సవాన్ని కీలకంగా ఉపయోగిస్తుంది.

# ఈ కార్యక్రమంలో పాల్గొనండి

ప్రపంచ ఫిజియోథెరపీ సంస్థ, సభ్య సంస్థలకు చెందిన ఫిజియోథెరపిస్టులు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ కార్యకలాపాలలో పాల్గొనడానికి కావాల్సిన సమాచారాన్ని తయారు చేసింది .అవి ఈక్రింద గమనించగలరు

- పోస్టర్లు: బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించడానికి
- ఇన్ఫోగ్రాఫిక్స్: రోగులకు మరియు ప్రజలకు ప్రదర్శించడానికి మరియు పంపిణీ చేయడానికి
- అనువాదాలు: ఇన్ఫోగ్రాఫిక్స్ మరియు పోస్టర్ల కాపీలు 18 కంటే ఎక్కువ భాషలలో అందుబాటులో ఉన్నాయి.
- సోషల్ మీడియా గ్రాఫిక్స్: ప్రపంచ ఫిజియోథెరపీ రోజు మరియు ఈ సంవత్సరపు సందేశాన్ని సోషల్ మీడియా ద్వార తెలియచేయటానికి కొన్ని ఎంపిక చేసిన గ్రాఫిక్స్ ని తయారుచేస్తుంది.
- అదనపు వనరులు మరియు సమాచారం: ఈ సంవత్సరం ప్రచారం గురించి వివరాలు మరియు అదనపు వనరులు మరియు వెబ్ లింక్‌లలోని సమాచారం కోసం సూచనలు.
- ప్రచారానికి కావాల్సిన టూల్‌కిట్‌లో ప్రపంచ ఫిజియోథెరపీ వెబ్‌సైట్‌లో లభించే వివరాలు ఉన్నాయి, ఇవి ఈ సంవత్సరం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవపు ప్రచారానికి ఉపయోగపడతాయి
- రోలర్ బ్యానర్ కళాకృతి: డౌన్‌లోడ్ చేసి స్థానిక తయారీదారులకు సరఫరా చేయాలి
- టీ-షర్టు డిజైన్ మరియు లోగో: డౌన్‌లోడ్ చేసి స్థానికంగా ముద్రించుకోవడానికి

పై వనరులను ఉచితంగా ఇక్కడ డౌన్‌లోడ్ చేయండి:

**www.world.physio/wptday**

**#worldptday**

మీరు ఒక వ్యక్తిగత ఫిజియోథెరపిస్ట్ అయితే మీ కార్యాలయంలో మీ సహోద్యోగులతో ఒక కార్యాచరణను ప్లాన్ చేస్తుంటే, వారు ప్లాన్ చేస్తున్న ఏదైనా కార్యకలాపాలతో అనుసంధానం కావడానికి మీ దేశం / భూభాగంలోని ప్రపంచ ఫిజియోథెరపీ సభ్యుల సంస్థను సంప్రదించాలని గుర్తుంచుకోండి.

ప్రపంచ ఫిజియోథెరపీ సభ్య సంస్థలు:
www.world.physio/our-members.

# ఎలా పాల్గొనాలనే దానిపై ఆలోచనలు

మీరు ఏదైనా ఫిజియోథెరపీ అసోసియేషన్ కి చెందిన, లేదా హాస్పిటల్ లో లేదా, ఒక చిన్న క్లినిక్ లోపనిచేస్తున్నా లేదా ఫిజియోథెరపీ విద్య ని చదువుతున్నమీరు వివిధ మార్గాల ద్వారా ఫిజియోథెరపీ దినోత్సవంలో పాల్గొనొచ్చు

మీరు ఫిజియోథెరపి దినోత్సవాన్నిమీ పరిస్థితి కి అనుగుణంగా సరైన విధంగా నిర్వహించటానికి కావాల్సిన సూచనలు ,సలహాలు ఇక్కడ పొందుపోరుస్తున్నాము.

కోవిడ్ -19 కి నివారణ లో భాగంగా, చాలా దేశాలు పెద్ద కార్యక్రమాలు మరియు సమావేశాలను నిర్వహించడంపై ఆంక్షలను ప్రవేశపెట్టాయి. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం కోసం ప్రణాళికలు తయారుచేసేటప్పుడు దయచేసి వాటిని పరిగణించండి మరియు సామాజిక దూరం గురించి మీ దేశం / భూభాగంలో ఏదైనా మార్గదర్శకాలను మీరు అనుసరిస్తున్నారని నిర్ధారించుకోండి.

ఇక్కడ ఇవ్వబడిన అనేక ఆలోచనలను మీరు మీ వెబ్ సైట్ లేదా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించవచ్చు. ఫేస్బుక్ ప్రత్యక్ష ప్రశ్నోత్తరాలను ప్రయత్నించండి లేదా మీ వెబ్ సైట్‌లో సలహాలు మరియు చిట్కాలను పంచుకోండి.

సోషల్ మీడియా ద్వారా ఫిజియోథెరపీ దినోత్సవం ప్రోత్సహించడానికి మేము వరుస గ్రాఫిక్స్ తయారు చేస్తాము

## బహిరంగ కార్యక్రమాలు

- బహిరంగ ప్రదేశంలో (లేదా ఆన్‌లైన్ ద్వారా) ఉచిత వ్యాయామ ప్రదర్శన కార్యక్రమం - ఉదాహరణకు, సాదారణ మరియు శక్తితో కూడిన వ్యాయామం మధ్య వ్యత్యాసాన్ని చూపించుట.
- కార్యాలయాల్లో లేదా ఆన్‌లైన్‌లో చర్చలు మరియు సెమినార్లు, రోజువారీ జీవితంలో కలిసిపోవడానికి వ్యాయామాలను సూచించడం మరియు యజమానులకు సమాచారాన్ని అందించడం.
- కమ్యూనిటీ కేంద్రాలలో మాట్లాడటం లేదా చిన్న అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించటం.
- రోమింగ్ ఇన్ఫర్మేషన్ బూత్ ద్వారా ఒక రోజు లేదా ఒక వారం , వేర్వేరు ప్రదేశాలను సందర్శించడం.
- ప్రజలకు, రాజకీయ నాయకులకు లేదా ప్రముఖులకు "ఆరోగ్య సవాలు"నిర్వహించటం - ఉదాహరణకు, పగటిపూట నిర్దిష్ట సంఖ్యలో అడుగులు వేయమని వారిని సవాలు చేయండి. మీరు సవాలు కోసం పెడోమీటర్లను అప్పుగా లేగా ఉచితంగా ఇవ్వవచ్చు.
- సాముహిక వ్యాయామ తరగతులు, పెద్ద సిటీ పార్కులో చెప్పండి

## అన్ని వయసుల వారికి కార్యక్రమాలు నిర్వహించుట

- కోవిడ్-19 చికిత్స యొక్క ప్రభావం నుంచి కోలుకోవటానికి వ్యాయామం చెయ్యటం ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు తెలియజేయడానికి కమ్యూనిటీ ఈవెంట్స్‌లో లేదా ఆన్‌లైన్‌లో సోషల్ మీడియాను ఉపయోగించి చర్చను ఏర్పాటు చేయండి.
- వివిధ వయసుల ప్రజలను లక్ష్యంగా చేసుకుని వ్యాయామ తరగతులను ఏర్పాటు చేయండి
- కోవిడ్ -19 బారిన పడిన వ్యక్తుల సంరక్షణ చూసే వారు లేదా కోవిడ్ కేర్ సెంటర్స్ లో పని చేసే వ్యక్తులతో కలిసి పనిచేయడం ద్వారా ఫిజియోథెరపి చికిత్స కోవిడ్ ద్వారా ఇబ్బంది పడేవారికి ఎలా ఉపయోగపడుతుందో ఒక అంచనా కి రావొచ్చు

## ఆసుపత్రి లేదా క్లినిక్ లో

- ఫిజియోథెరపిస్టులు ఏమి చేస్తారు అనే సమాచారంతో రిసెప్షన్ ప్రాంతంలో ఇన్ఫర్మేషన్ బూత్ లేదా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయండి
- ప్రపంచ ఫిజియోథెరపీ యొక్క ఇన్ఫోగ్రాఫిక్స్ మరియు పోస్టర్లను సహోద్యోగులు మరియు సందర్శకులతో పంచుకోండి

## ఇతర అదనపు సమాచారం

- మీ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వగల స్థానిక ప్రముఖుడు ఉన్నారో లేదో తెలుసుకోండి మరియు ఏదైనా ఈవెంట్స్‌లో పాల్గొనండి. ఇది ప్రజల మరియు మీడియా ఆసక్తిని పెంచే అవకాశం ఉంది
- స్థానిక రేడియో లేదా టీవీ షోలో అతిథిగా ఉండటానికి లేదా ఆన్‌లైన్‌లో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఆఫర్ చేయండి
- ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి ఫిజియోథెరపిస్టులు ఎలా సహాయం చేస్తారో వస్తువులు/సమాచారం ద్వారా ప్రజలకు చూపించండి: ఫ్లైయర్స్, ఇన్ఫర్మేషన్ షీట్లు మరియు వరల్డ్ ఫిజియోథెరపీ వెబ్ సైట్ నుండి లభించే స్టిక్కర్లు ప్రారంభించడానికి మంచి ప్రదేశం

**Get inspired!**

See how World PT Day has been celebrated in the past

**www.world.physio/wptday/activities**